Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 286 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 17 ఏప్రిల్ 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన



**పనులను ఎస్‌ఎమ్‌సీలకు అప్పగించాలి**

**స్కూళ్లలో ప్రవేశాల పెంపునకు డోర్ టు డోర్ క్యాంపెయిన్**

**మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు**

అమరావతి: పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను ఎస్‌ఎమ్‌సీలకు అప్పగించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను 3 స్టార్‌కు చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాల పెంపుదలకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలని చెప్పారు. ప్రభుత్వ కాలేజీల్లో అత్యుత్తమ మార్కులపై ప్రచారం కల్పించాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని నివాసంలో గురువారం సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన విద్యా బోధనకు ముఖ ఆధారిత హాజరు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. ఉన్నత విద్యా సంస్థల్లో మరింత పారదర్శకత కోసం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ విషయంలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యా సంస్థల వివరాలతో పాటు సిబ్బంది, విద్యార్థుల ముఖ ఆధారిత గుర్తింపు కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై మంత్రి ఆరా తీశారు.

## జనగణనలో వివరాలు నమోదు చేసిన చంద్రబాబు



**పజలు అంతా జనగణనలో పాల్గొనాలని పిలుపు**

అమరావతి:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వీయ జనగణనలో తన వివరాలను నమోదు చేసుకున్నారు. జనగణన పక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. హౌస్ లిస్టింగ్- హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు పక్రియ గురువారం ప్రారంభమైంది. వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు చేసుకున్నారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ పక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు. మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన పక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్ని రూపొందించటం అవసరమని, ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని, ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరగనుందని, మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన హౌస్ లిస్టింగ్-హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## మహిళా రిజర్వేషన్లు మహిళల హక్కు

ఎంతోకాలంగా ఈ బిల్లు పెండింగ్‌లో ఉంది

గతంలో సమాజ్‌వాది పార్టీ అడ్డుకుంది

మహిళలకు ఆస్తిలో సమానవాటా ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది

బిల్లును అనవసర కారణాలతో అడ్డుకోరాదు

రాజమండ్రి ఎంపి పురందేశ్వరి

2లో..

## బిసిలకు పెద్దపీట వేసిన జగన్



వారికిచ్చిన హామీలను నెరవేర్చారు

వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల

2లో..



## తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

**వెంటనే క్షమాపణలు చెప్పాల్సిందే**

**దీనిపై బిజెపి ఎంపిలు నోరు మెదపరా**

**జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపాటు**

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా- పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. ఆరు దశాబ్దాల వివక్షకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం చేసిన ఈ మహోద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను కూడా తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలతో అవమానించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడి అని ఆమె అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా సరే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలపై కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా మీ పార్టీ ఎంపీ మాట్లాడుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ వ్యాఖ్యలను మీరు సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. వెంటనే తేజస్వీ సూర్యతో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తా లేకపోతే, ఎంపీలుగా కొనసాగే అర్హత మీకు లేదని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు

## దేశవ్యాప్తంగా మండుటెండలు

**అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి**

'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి.



2లో..

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

**బేషరతుగా ఆయన క్షమాపణలు చెప్పాలి**

**మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్**

గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదేబాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని హరీష్‌రావు ధ్వజమెత్తారు.



2లో..



## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

**ఇందులో ఎలాంటి రాజకీయం లేదు**

**30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు**

**వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత**

**చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం**

**ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు**

ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

2లో..

## లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీా దృష్టి

**మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు**

**పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు**

**చాణుక్యుడు బతికుంటే మీా కుయుక్తికి ఆశ్చర్య పోయేవాడు**

**లోక్‌సభలో ప్రియాంక సెటైర్లు...అమిత్‌షా నవ్వులు**

మహిళా రిజర్వేషన్ బిల్లను ఎవరూ వ్యతిరేకించలేదు. రాహుల్ స్వయంగా మోదీ దగ్గరకు వెళ్లి మరీ మద్దతు తెలిపారు.



2లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

**స్పీకరస్ సహా 9మంది విరణ కోరిన హైకోర్టు**

**విచారణ మే 6కు వాయిదా**

గతంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఈ ఎమ్మెల్యేలు సాంకేతికంగా పార్టీ మారలేదని, వారు ఇంకా బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నారనే అర్థం వచ్చేలా స్పీకర్ తీర్పునిచ్చారు. అయితే, వారు బహిరంగంగానే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు.



2లో..



2లో..

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులకు తెలయి చేయండి
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీఇ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

# దేశవ్యాప్తంగా మండుటెండలు

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి. లైట్ కలర్ దస్తులు ధరించండి. తరచుగా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి. వడదెబ్బ తగిలితే .. వెంటనే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించండి. నేలపై పడుకోబెట్టండి. నీళ్లలో తడిపిన బట్టను కప్పండి. చల్లని నీళ్లు తాగించండి. నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహారాపదార్థాలను అతడికి తినిపించండి' అని సూచించింది. ఏప్రిల్ 20వ తేదీ వరకు తెలంగాణ, రాయలసీమ, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, ఉత్తర కర్ణాటక, మధ్య ప్రదేశ్, విదర్భ, ఒడిశా, జార్ఖండ్, వెస్ట్ రాజస్థాన్‌లలో అత్యంత తీవ్రంగా వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లో వేడి, పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది.

# మహిళా రిజర్వేషన్లు మహిళల హక్కు

న్యూఢిల్లీ :మహిళా రిజర్వేషన్ డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని రాజమండ్రి లోక్‌సభ ఎంపీ పురందేశ్వరి అన్నారు. గతంలో చాలాసార్లు బిల్లు పెట్టినా సాకారం కాలేదని, అప్పట్లో సమాజ్‌వాదీ పార్టీ మద్దతివ్వలేదని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా లోక్‌సభలో ఆమె మాట్లాడారు. రాజకీయాల్లో మహిళల పాత్ర పెరిగిందని గ్రహించాలన్నారు. ఈ బిల్లు పాస్ కావడం మహిళల దశాబ్దాల కల. 2023లో మద్దతిచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు మాత్రం కొర్రీలు పెడుతోంది. జనగణన పేరుతో అభ్యంతరాలు చెబుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మొట్టమొదట 1996లో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ మాత్రం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిందని అన్నారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విభజన 131వ రాజ్యాంగ సవరణ బిల్లులపై జరిగిన చర్చలో పలు విషయాలు వెల్లడించారు. ఈ చారిత్రక బిల్లులకు పూర్తి మద్దతు ప్రకటించిన ఆమె, మహిళా రిజర్వేషన్ల అమలులో గత ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. ప్రసంగం ప్రారంభంలో ఆమె తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మహిళా సాధికారత కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ఆస్తిలో కుమార్తెలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు, మహిళా విశ్వవిద్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వంటి విప్లవాత్మక నిర్ణయాలను ఆయన తీసుకున్నారని సభకు వివరించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయన్న ఆందోళనలపై ఆమె స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రణాళిక ప్రకారం, లోక్‌సభ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచడం వల్ల ఏ రాష్ట్రానికి ఉన్న ప్రస్తుత సీట్లు తగ్గవని భరోసా ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సీట్ల పెంపు ఉండటం వల్ల రాజకీయ సమతుల్యత దెబ్బతినదని, దక్షిణాది రాష్ట్రాల గొంతు పార్లమెంట్‌లో బలంగానే ఉంటుందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం గతంలో తీవ్ర జాప్యం చేసిందని పురందేశ్వరి విమర్శించారు. 1996 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును 2010లో రాజ్యసభ ఆమోదించినా, లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్‌కు మనసు రాలేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ప్రధాని మోదీ ఈ బిల్లును యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంటే, విపక్షాలు అనవసరపు రాజకీయ కారణాలతో అడ్డుకోవాలని చూడటం సరికాదన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలు వల్ల దేశాభివృద్ధిలో మహిళలు కేవలం భాగస్వాములుగా మాత్రమే కాకుండా, నిర్ణేతలుగా మారతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ బిల్లు మహిళలకు రాజకీయ న్యాయం చేకూరుస్తుందని పేర్కొన్నారు. పునర్విభజన ప్రక్రియలో ప్రతి రాష్ట్రం గొంతు వినబడుతుందని, పబ్లిక్ హియరింగ్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ చారిత్రక ఘట్టంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని చెబుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం



న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ ప్రక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ది ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు.

ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.

ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30



శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024–26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ౹÷నాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన 'రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్'ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ తదితర రంగాల్లో అమెరికా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. 'తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, రాబోయే రోజుల్లో ఆ దిశగా అడుగులు వేస్తాం. అమెరికా,తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు చొరవ చూపుతాం' అని స్టేట్ డిపార్ట్ మెంట్ మినిస్టర్ కౌన్సిలర్ పాల్ నరైన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ ఫ్రాంక్ ఒకటా(నేవీ), రెనో బామ్‌ఫోర్డ్(డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ జాన్ కయాంగ్యాంగ్(ఆర్మీ), రెబెక్కా కింగ్(డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ మైఖేల్ కూబ్(ఎయిర్ నేషనల్ గార్డ్), జోస్ సలాస్(డిఫెన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఏజెన్సీ), టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీ దృష్టి



న్యూఢిల్లీ: కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ...చాణుక్యుడు కూడా ఇంత పక్కాగా ప్లాన్ చేసి ఉండలేదని అన్నారు. మహిళా కోటా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, అయితే దీనిని అమలు చేయడానికి డీలిమిటేషన్ చేస్తుండటంపైనే తమ అభ్యంతరాలు ఉన్నాయని లోక్‌సభలో ఆమె అన్నారు. ఎన్నికల్లో పైచేయి సాధించడానికి ఇది ఒక రాజకీయ అస్త్రం అని ఆమె ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయడానికి బీజేపీ తన పార్టీ పునాదులను బలోపేతం చేసుకుంటోందని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే, చాణక్యుడిని ప్రస్తావిస్తూ ఆమె వేసిన సెటైర్లు సభలో నవ్వులు పూయించాయి. కేంద్రం హోం మంత్రి అమిత్ షా కూడా ప్రియాంకా వ్యాఖ్యలకు నవ్వారు. మీరంతా పక్కా ప్లాన్‌తో వచ్చారు. ఈ రోజు గనుక చాణక్యుడు బతికి ఉంటే మీ కుయుక్తికి ఆయన ఆశ్చర్యపోయి ఉండేవారని ఆమె అన్నారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో హఠాత్తుగా పార్లమెంట్ ఏర్పాటు చేయడం, ఎన్నికలకు ఒక రోజు ముందే ముసాయిదా ముందుకు తేవడం, మహిళా అభ్యున్నతి కోసం మోడీ అతిపెద్ద నిర్ణయం తీసుకున్నారని మీడియాలో చర్చ జరిపించడం, ప్రతీ ఒక్కరూ ఆయనకు మద్దతు ఇచ్చేలా చేయడం, ఇలా ప్రతిపక్షాలను సందిగ్ధంలో పడేయడం అంతా ప్లాన్ అంటూ ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలుకే అమిత్ షాతో పాటు మంత్రులు కిరెన్ రిజిజు నవ్వారు. అంతకముందు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని తప్పుపట్టిన ఆమె.. అందులో జవహర్‌లాల్ నెహ్రూ పేరు వినిపించకపోవడం గమనార్హం అని అన్నారు. మహిళల హక్కుల పట్ల బీజేపీ నేతలే ఛాంపియన్లుగా భావిస్తున్నారని ఆమె విమర్శించారు. మోదీ ప్రసంగంలో నెహ్రూ పేరు వినిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. రిజర్వేషన్లపై 2018లోనే ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ లేఖ రాశారు. 2019లోపే రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ కోరారు. ప్రధాని మోదీ సగం సమాచారం మాత్రమే వెల్లడించారు. ఇవాళ ప్రధానంగా రిజర్వేషన్ల కోటాపై చర్చ కాదు.. లోక్‌సభ సీట్లను 850కి పెంచడంపైనే. మోదీ ప్రభుత్వం లోక్‌సభ సీట్ల పెంపుపైనే ఆసక్తి కనబరుస్తోంది. ఆ విషయంలో ప్రభుత్వానికి అంత తొందరెందుకని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లను ఎవరూ వ్యతిరేకించలేదు. రాహుల్ స్వయంగా మోదీ దగ్గరకు వెళ్లి మరీ మద్దతు తెలిపారు. ఆ బిల్లుపై క్రెడిట్‌ను మోదీ.. కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. దేశ మహిళలకు కాంగ్రెస్ ఎంతో సేవ చేసింది. బిల్లు విషయంలో మహిళలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తోంది. మహిళా బిల్లును ఎవరు వ్యతిరేకిస్తున్నారో మోదీ చెప్పాలి. కులగణనకు మోదీ ఎందుకు భయపడుతున్నారు? ఓబీసీలకు న్యాయం జరగాలి.. వారి హక్కులను ఎవరూ కాలరాయలేరు' అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

# బిసిలకు పెద్దపీట వేసిన జగన్

అమరావతి: బిసిల సాధికారతకు వైఎస్ జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైసిపి రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన బిసి సెల్ సమావేశంలో సజ్జల మాట్లాడారు. జగన్ బిసిల కోసం విధాన పరమైన నిర్ణయాలు తీసుకున్నారని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. సమాజంలో వెనుక బడిన తరగతుల జీవితాల్లో వెలుగులు నింపాలనే తాపత్రయంతో పనిచేశారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి వ్యవస్థీకృతంగా మారింద న్నారు. ప్రతిచోటా రాజకీయ జోక్యం ఉంటోందని, రాజధాని పేరుతో మోయలేనంత భారం, వ్యతిరేకించిన వారంతా దేశద్రోహులు అనే ముద్ర వేస్తున్నారని తెలిపారు. అమరావతి భారం రాష్ట్రమ ంతా భరించాలంటున్నారని, జనాన్ని మభ్యపెట్టి మాటలతో కోటలు కడుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చారని తెలిపారు. హైరైజ్ పేరుతో 40 అంతస్తులు, 50 అంతస్తులు కట్టాలనుకోవడం మోయలేని భారమని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిని అందులో భాగంగానే అరెస్టు చేశారని అన్నారు. నరసరావుపేటలో టిడిపి ఎమ్మెల్యే.. ఎస్‌పి ఆఫీసులోనే హడావుడి చేస్తే కనీసం కేసు కూడా లేదని అన్నారు. ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. జగన్ కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా వెనుకడుగు వేయబోమని అన్నారు. యాదవ సామాజికవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఐదో వ్యక్తినని తెలిపారు. మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. ఏలూరులో జరిగిన బిసి గర్జనతో వైసిపి 151 సీట్లు వచ్చాయని, జగన్‌కు బిసిలు ఎప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో జగన్ విద్యారంగంలో సమూల మార్పులు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురంలో ఈ నెల 26న నిర్వహించే బిసి గళం సమావేశ పోస్టరును ఆవిష్కరించారు.

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసేవారని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు భారత్–పాక్ విభజన వంటిదే అయితే, ఆనాడు పార్లమెంట్‌లో బీజేపీ ఈ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదేబాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి, ఢిల్లీ పెద్దల ముందు రాష్ట్ర గౌరవాన్ని తాకట్టు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవంపై దాడిచేసే శక్తులను ఇక్కడి ప్రజలు ఎన్నడూ క్షమించరని, త్యాగాల చరిత్రను అగౌరవపరిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

హైదరాబాద్:తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు



వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారలేదని స్పీకర్ ప్రకటించిన 9 మంది ఎమ్మెల్యేల తో పాటు, స్వయంగా స్పీకర్ కూడా ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. వీరంతా తమ వాదనలతో కూడిన కౌంటర్ అఫిడవిట్‌లను దాఖలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జాబితాలో ఉన్న ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి (సంజయ్), తెల్లం వెంకట్రావు ఉన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఈ ఎమ్మెల్యేలు సాంకేతికంగా పార్టీ మారలేదని, వారు ఇంకా బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారనే అర్థం వచ్చేలా స్పీకర్ తీర్పునిచ్చారు. అయితే, వారు బహిరంగంగానే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. స్పీకర్ నిర్ణయం ఏకపక్షంగా ఉందన్నది వారి ప్రధాన వాదన. ఈ కేసులో లోతైన విచారణ అవసరమని భావించిన హైకోర్టు, తదుపరి విచారణను మే 6వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా ప్రతివాదులందరూ తమ కౌంటర్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఈ కేసులో హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ కలిగిస్తోంది. ఒకవేళ కోర్టు అనర్హత వేటు విషయంలో కఠినంగా వ్యవహరిస్తే, రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా ఉంది.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

డ్రాప్ ఔట్ లేకుండా చూడడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యాసనం

ఉపాధ్యాయులు భారంగా కాకుండా బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ శాతం పెరిగేలా చూడాలన్నారు

నాణ్యమైన విద్య ను అందించే దిశగా కృషి చేయాలి

మంచి పౌరులుగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

జిల్లాలో ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి : జిల్లా విద్యాశాఖ అధికారి కెవియన్ కుమార్



**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ , ఉత్తేజిత ఏప్రిల్ 16**

: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ.. జిల్లాలో విద్యాశాఖ మంచి కార్యక్రమాలతో ముందుకెళుతుందని డ్రాప్ ఔట్ లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యాసనం అందించేలా ఉపాధ్యాయులందరూ దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీలోని ఆడిటోరియం నందు మన సంకల్పం విద్యా ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్, ఫౌండేషనల్ లెటర్స్ న్యూమరసి, ఆర్వో ప్లాంట్ నిర్వహణ పై జిల్లాలోని హెచ్ఎం లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యసనం తో పాటు జిల్లాలో విద్యా శాఖమంచి కార్యక్రమాలలో ముందుకెళుతుందన్నారు. గౌరవ మంత్రివర్యులు ఎప్పటికప్పుడు విద్యాశాఖ పై అనేక సూచనలు ఇస్తున్నారని డ్రాప్ ఔట్ లేకుండా చూడడంతో పాటు నాణ్యమైన విద్య అభ్యసన అందించేది దిశగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో డ్రాప్ అవుట్స్ ఉన్న సుమారుగా 7,500 మంది ఉన్నారు వాళ్ళ చదువుకు దూరమై రేపు ఏమవుతారు అనేది ఉపాధ్యాయులు ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న అమ్మాయిలు జిల్లాలో 20, 23 శాతం మంది ఉన్నారని శిశు సంక్షేమ శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖలు కలిసికట్టుగా సమన్వయం చేసుకుంటే ఇలాంటి బాల్య వివాహాలను జరగకుండా చూడవచ్చు అన్నారు. పాఠశాలకు ప్రారంభానికి ఇంకా సమయం ఉంది కనుక బడి వీడు పిల్లలను బడిలో చేర్పించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులందరూ భారంగా కాకుండా బాధ్యతగా తీసుకొని విద్యార్థుల ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలనే తెలిపారు. జిల్లాలో పదవ తరగతి ఇంటర్మీడియట్ లో జరిగిన పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చాయని, రాబోయే సంవత్సరంలో కూడా జిల్లాను ముందంజలో ఉంచాలని తెలిపారు. నాణ్యమైన విద్యాభ్యాసంలో లో మాథ్స్ సైన్స్ వంటి సబ్జెక్టులో విద్యార్థులలో ప్రేరణ కల్పించాలని అప్పుడే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు .విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీయడం ద్వారా మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బయటికి వెళ్లిన తర్వాత కూడా వాళ్ళు కాన్ఫిడెంట్ గా మేము బతకగలము అనే నమ్మకాన్ని కలిగి ఉంటారని తెలిపారు. మంచి నైపుణ్యాలు విద్యార్థులకు ఇవ్వడం వలన మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారు అవుతామని అన్నారు. మంచి పౌరులుగా తీర్చిదిద్దడం ఒక ఉపాధ్యాయుడు వల్లే సాధ్యమవుతుందని అన్నారు. కావున ఉపాధ్యాయులు విద్యార్థులకు రోల్ మోడల్ గా ఉండాలనే తెలిపారు. జిల్లాలో వెనుకబడి ఉన్న మండలాలలో కూడా మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాలైన కార్యక్రమాలు అమల్లో భాగంగా అపార ఐడి నమోదు, పరీక్ష పే చర్చ, రిజిస్ట్రేషన్ స్కూల్స్ రిస్ట్రక్చర్ మెగా పీటిఎం, వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుంచి విజయవాడ తీసుకువెళ్లే విషయంలో దాదాపు 3000 మందిని ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకెళ్లడం జరిగిందన్నారు. అన్ని కార్యక్రమాల్లో కూడా మన గౌరవ కలెక్టర్ గారి యొక్క ఆదేశాలు, సూచనల మేరకు మనం చేస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో, రెండో స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు.

## జిల్లా ప్రజా రవాణా అధికారి ని ఘనంగా సత్కరించిన స్టార్ కృష్ణ!

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 16.**



తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి జగదీష్ ను ఏపీ పిటిడి బహుజన ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ తిరుపతిలోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఆర్.ఎం.కార్యాలయ ఆవరణలో ఘనంగా జరిపించడం ఆర్. ఎం.జగదీష్ అంకిత భావం ఎంతో కీలకమని స్టార్ కృష్ణ సంతోషం వ్యక్తం చేసి, డాక్టర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చలపతి, రాజశేఖర్, గురుమూర్తి, జగన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ని ఘనంగా సత్కరించిన స్టార్ కృష్ణ!

## అమర రాజా విద్యాలయం, కరకంబాడి -- సీబీఎస్ఈ 10వ తరగతిలో 100% ఉత్తీర్ణతతో ఘన విజయం

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 16.**




తిరుపతి జిల్లా రేణిగుంట మండలం, కరకంబాడిలోని అమర రాజా విద్యాలయం 2026 ఏప్రిల్ 15న ప్రకటించిన సీబీఎస్ఈ 10వ తరగతి బోర్డు ఫలితాల్లో విశేష ప్రతిభను ప్రదర్శించి 100% ఉత్తీర్ణతను నమోదు చేసి మరోసారి తన విద్యా ప్రమాణాలను చాటుకుంది. విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల నిబద్ధత, పాఠశాల సమర్థవంతమైన విద్యా విధానం ఈ విజయానికి కీలక పాత్ర పోషించాయి. ఈ ఫలితాలు పాఠశాల నిరంతర నాణ్యమైన విద్యకు నిదర్శనంగా నిలిచాయి.

టాప్ ప్రతిభావంతుల వివరాలు మొదటి స్థానం
జి. వెర్నిక -- 474/500
రెండవ స్థానం ఆర్. వర్షన్ నాయుడు -- 468/500
మూడవ స్థానం (సమాన మార్కులతో) టి. జ్ఞానశ్రీ -- 466/500
సి. దిల్లి శ్రీనివాస్ -- 466/500
నాలుగవ స్థానం సి. లితీష్ -- 464/500
ఐదవ స్థానం:
జి. హేషిత -- 460/500

ప్రత్యేక ప్రతిభ సి. దిల్లి శ్రీనివాస్ సైన్స్ విషయములో 100కి 100 మార్కులు సాధించి ప్రత్యేక ప్రతిభను చాటుకున్నారు.
ఎం. నిత్యశ్రీ తెలుగు విషయములో 100కి 100 మార్కులు సాధించి ప్రశంసలు అందుకున్నారు.
ఈ సందర్భంగా అమర రాజా ఫౌండర్ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు, రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గ్లోరి దేవప్రియ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలో సెన్సస్ ఆపరేషన్స్‌కు పూర్తి స్థాయి సిద్ధత -

## - జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ

జిల్లా మొత్తం 42 చార్జ్‌లుగా విభజించి సమగ్ర వ్యవస్థ ఏర్పాటు

సిబ్బందికి బహుళ దశల్లో శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి

100% ఆన్‌లైన్ సెన్సస్ విధానం, మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ

మొదటిసారిగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ (ఏప్రిల్ 16--30) అమలు -- ప్రజలకు సులభమైన విధానం ద్వారా నమోదు అవకాశం

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16:**

జిల్లాలో జరగబోయే 2026 -2027 సెన్సస్ ఆపరేషన్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం స్థానిక జిలా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 2026 -2027 సెన్సస్ కార్యక్రమంపై డీ ఆర్ ఓ నరసింహులు, మీడియా ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 2026-27 సెన్సస్ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర స్థాయిలో సెన్సస్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు చార్జ్ ఆఫీసర్లుగా పనిచేస్తున్నారన్నారు. జిల్లాను మొత్తం 42 చార్జ్‌లుగా విభజించినట్లు, ఇందులో 36 మండలాలు, 5 మున్సిపాలిటీలు మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రత్యేక చార్జ్‌గా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి చార్జ్‌ను హౌస్ లిస్టింగ్ బ్లాక్స్‌గా విభజించి, ప్రతి బ్లాక్‌కు ఎన్యూమరేటర్లు, వారి పర్యవేక్షణకు సూపర్వైజర్లు నియమించబడినట్లు తెలిపారు.

సెన్సస్ నిర్వహణకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లాలో చార్జ్ ఆఫీసర్లకు మూడు రోజులపాటు సమగ్ర శిక్షణ, హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు చెప్పారు. అదనంగా మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డ్ ట్రైనర్లు గుర్తించి, ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు దశల వారీగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ నెల 23వ తేదీ నుండి ఎన్యూమరేటర్లకు తుది దశ శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈసారి సెన్సస్ ప్రత్యేకతగా 100% ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడం ముఖ్యాంశమని తెలిపారు. ఎన్యూమరేటర్లకు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ జరుగుతుందని, దీని వలన సమయం ఆదా కావడంతో పాటు డేటా సేకరణ ఖచ్చితత్వం పెరుగుతుందని చెప్పారు.

దేశంలోనే మొదటిసారిగా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ విధానం ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ముందుగానే తమ వివరాలను నమోదు చేయాలని కోరారు.

మే 1 నుండి హౌస్ లిస్టింగ్ దశ ప్రారంభమవుతుందని, ఈ దశలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 2027లో జనాభా లెక్కింపు రెండో దశగా నిర్వహించబడుతుందని చెప్పారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేతబి అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ.. వామపక్షాలు నిరసన!

గ్రామ పెద్దలు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటుకు రైల్వే అధికారులు ఆదేశాలు ఇవ్వాలి!!

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 16.**



ఏప్రిల్ 19న రైల్వే బ్రిడ్జి కింద "శ్రమదానం" చేసి ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం చూపిస్తాం.

బి వామపక్ష పార్టీలు కలసి ఉమ్మడి ప్రకటన. రేణిగుంట రైల్వే అండర్ బ్రిడ్జి పనులు కారణంగా తాత్కాలికంగా రోడ్డు మార్గాన్ని మూసి వేయడంతో గురువారం ఉదయం 10 గంటలకు వామపక్షాలు సిపిఎం, సిపిఐ పార్టీలు, వైసిపి నేతలు కలిసి రేణిగుంట రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేసిన రోడ్డుపై రైల్వే అధికారులు, ఆర్డీవో అధికారి నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ.. నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రేణిగుంట ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వై.యస్ మణి, వైసిపి పార్టీ నేత ప్రభాకర్ మాట్లాడుతూ.. రేణిగుంట ప్రజలకు, స్కూటర్, ఆటో కారు, చిన్న అంబులెన్స్ వాహనాలు అత్యవసరంగా వెళ్లి రావడానికి రేణిగుంట గ్రామ పెద్దలు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయం రోడ్డు మార్గంను రైల్వే అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఆదేశాలు ఇచ్చి తాత్కాలిక రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని లేదంటే ఏప్రిల్ 19 తేదీ ఆదివారం నాడు ఉత్తరం దిక్కు వైపు ఉన్న రైల్వే ఐదు ఖనాల వార బ్రిడ్జి కింద "శ్రమదానం కార్యక్రమం" చేపట్టి రేణిగుంట ప్రజలకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గం చూపిస్తాం అని వామపక్ష పార్టీలు నేతలు రైల్వే అధికారులను, రెవెన్యూ ఉన్నతాధికారులను ఈ నిరసన ద్వారా హెచ్చరించారు.

సిఐటియు మండల కన్వీనర్ సెల్వరాజ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ..రేణిగుంట రైల్వే బ్రిడ్జి పనులు మరమ్మత్తులు కాదు, కొత్తగా రైల్వే ట్రాక్ వేయడానికి జరుగుతున్న పనులు ఇది పూర్తి కావడానికి ఎనిమిది నెలలు పడుతుందని అంతవరకు రేణిగుంట ప్రజలకు కష్టాలు తప్పవని ఇది అధికార పార్టీ వైఫల్యంమే అని అన్నారు. యాక్సిడెంట్లు జరిగి 108 కి ఫోన్ చేస్తే అంబులెన్స్ రావడానికి బైపాస్ మీదుగా గంట సమయం పడుతుందని ఈ లోపల ప్రాణాలు పోతాయని అన్నారు. ఈ రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేత కారణంగా శనివారం వారపు సంత నాడు వచ్చే చిరు వ్యాపారస్తులను, రైతులను సంత గేటు నుండి కాళీ చేపించి రేణిగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి కిందికి వారపు సంతను తరలించడం దారుణం, ట్రాఫిక్ సమస్య పెరుగుతుందే తప్ప తగ్గదని అన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను తిరిగి ప్రారంభించాలి... మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**కర్నూలు/తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగ్రాటి శ్రీదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున కర్నూలులోని బిర్లా గేటు సమీపంలోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో రాయలసీమ నీటి ప్రాజెక్టులు - సమాలోచన సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి,కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కరువు సీమకు నిజమైన వరమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాయలసీమ రైతులకు ఈ ప్రాజెక్టు జీవనాధారంగా మారుతుందని తెలిపారు. అలాంటి కీలక సాగునీటి ప్రాజెక్టు పనులను నిలిపివేయడం ద్వారా రాయలసీమ అభివృద్ధిని అడ్డుకుంటూ,రైతుల ఆశలను భగ్నం చేసిన చర్యలతో చంద్రబాబు నాయుడు రాయలసీమకు ద్రోహిగా నిలిచారని తీవ్రంగా విమర్శించారు. రాయలసీమ ప్రాంతం ఎప్పటికీ కరువు బారిన పడుతూ ఉండకూడదంటే,ఇలాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం అత్యవసరమని ఆమె అన్నారు.రైతులు నీటి కోసం ఆకాశాన్ని చూసే పరిస్థితి మారాలంటే ప్రభుత్వాలు దృఢ సంకల్పంతో ముందుకు రావాలని ఆమె సూచించారు.అంతేకాకుండా గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మధ్యలోనే ఆపివేయడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం కలిగిందని,ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు నిలిచిపోవడం వల్ల వేలాది ఎకరాలు పాడైపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.రాయలసీమ అభివృద్ధి పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రాజెక్టు పనులను పునఃప్రారంభించి,త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే గుండ్రేవుల ప్రాజెక్టును కూడా ప్రారంభించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, పిఎసి మెంబర్ మాజీ మంత్రి సాకే శైలజానాథ్, కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ గంగుల ప్రభాకర్ రెడ్డి,అనంతపురం,కర్నూలు మాజీ ఎంపీలు తలారి రంగయ్య,బుట్టా రేణుక,ఎమ్మెల్యే లు బాలనాగిరెడ్డి,విరూపాక్షి,జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి,ఎమ్మెల్సీ మధుసూదన్,మాజీ ఎమ్మెల్యే లు సాయిప్రసాద్ రెడ్డి,మణిగాంధీ, మాజీ మేయర్ బి వై రామయ్య, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి,మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాతన మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురం హనుమంతు,జడ్పిటిసి పులికొండ నాయక్, మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి,ఎర్ర నాగప్ప,వైసీపీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్ రెడ్డి,నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,రాతన ఉమన్న,యంబాయి రామాంజనేయులు తదితర తుగ్గలి మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త బోయ రామాంజనేయులు మృతి పట్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశం మాధవస్వామి ప్రగాఢ సంతాపం

**నందవరం(ఉత్తేజిత న్యూస్)**



మండల పరిధిలో నందవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్త బోయ రామాంజనేయులు అనారోగ్యంతో కన్నుమూయడం పట్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవస్వామి మండల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు తుదిశ్వాస విడిచారు. కుటుంబానికి పరామర్శ

విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ దేశాయ్ మాధవస్వామి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మృతుని స్వగ్రామానికి చేరుకుని, ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రగాఢ సానుభూతి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు,తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. తెలుగుదేశం

ఉత్తేజిత దినపత్రిక

# శ్రీ జి. శ్యాం ప్రసాద్ రేణిగుంట తాసిల్దార్ అధ్యక్షతన రీ సర్వే గ్రామసభలు

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 16.**




తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం లో కొత్తపాలెం, జి పాలెం, అత్తూరు రెవెన్యూ గ్రామాలలో ఈరోజు ఉదయం; 9:30,10:30,11:30 లకో రి సర్వే గ్రామసభలు నిర్వహించడం జరిగినది. సదరు గ్రామ సభలలో మండల రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ శ్రీ దిలీప్ గారు, మండల సర్వేయర్ కరుణాకర్ గారు, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు. సదర గ్రామ సభలో ఈ క్రింది అంశాలు చర్చించడం అయినది

1. రీ సర్వే చేసే మునుపు వారి సర్వే నెంబర్లకు సంబంధించిన రైతులకు నోటీసులు ముందుగా అందజేస్తారు

2. పట్టాదారు రైతు మరణించి ఉంటే వారి నామిని గాని, వారసులుగానే పాస్ పుస్తకములకు దరఖాస్తు చేసుకోవచ్చు

3. రైతు పట్టాదారు పాస్ పుస్తకములో సర్వే నెంబరు, విస్తీర్ణము తప్పుగా ఉన్నట్లయితే సవరణ చేసుకోవచ్చు

4. ఈ పట్టాదారు పాస్ పుస్తకములో వారి పట్టాదారి పేరు తప్పుగా ఉన్న, క్యాస్ట్, మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్ నమోదు చేసుకోవచ్చు

5. రైతు భూమికి పట్టాదారు నాకు వారి సరిహద్దులు చూపించడం జరుగుతుంది.

6. రైతు పట్టాదారు వారు ఈ కేవైసీ చేసుకోవాలి సదరు ఈకేవైసీ ద్వారా వారికి పట్టాదారపా పుస్తకం మంజూరు చేయబడును. నిర్ధారణ చేయబడును

7. రైతులకు పట్టాదారు పాసుపుస్తకం లో ఎఫ్ఎంబి కూడా అందజేయబడుతుంది, క్యూఆర్ కోడ్ తో పాస్ బుక్ మంజూరు చేయబడుతుంది. తద్వారా వారు క్యూఆర్ కోడ్ ఉపయోగించి వన్ బి, పలమ వద్దకు గూగుల్ మ్యాప్ చూపించడం జరుగుతుంది.

కావున పై గ్రామ రైతులు రీ సర్వేలో పాల్గొని పట్టాదారు పాస్ పుస్తకంలో పొందవలసినదిగా ఆ గ్రామాలకు సంబంధించిన విఆర్వో లతో వాట్సాప్ గ్రూప్ లో నమోదు కావాల్సిందిగా తెలియజే యడ మైనది.

# రేణిగుంటలో తప్పిన పెను ప్రమాదం...

**విద్యుత్ స్తంభంపైనే స్పృహ తప్పిన ఎలక్ట్రీషియన్?.....**

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 16.**



తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణంలోని బిజీగా ఉండే బస్టాండ్ కూడలిలో గురువారం ఒక పెను ప్రమాదం తృటిలో తప్పింది. విద్యుత్ లైన్ మరమ్మత్తుల కోసం స్తంభం ఎక్కిన ఒక కాంట్రాక్ట్ ఎలక్ట్రీషియన్ ఊహించని విధంగా విద్యుత్ ఘాతానికి గురయ్యారు.

?మరమ్మత్తులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ ప్రవహించడంతో, సదరు ఎలక్ట్రీషియన్ స్తంభం పైనే స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్తంభంపైనే ప్రాణాపాయ స్థితిలో వేలాడుతున్న బాధితుడిని చూసి స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అయితే, సమయస్ఫూర్తితో వ్యవహరించిన స్థానిక ప్రజలు వెంటనే స్పందించి, బాధితుడిని సురక్షితంగా కిందకు దించారు. అనంతరం ఏమాత్రం ఆలస్యం చేయకుండా చికిత్స నిమిత్తం ఆటోలో ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తు సకాలంలో వైద్యం అందడంతో ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

?ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ శాఖ పనులను ప్రైవేటు వ్యక్తులకు, కాంట్రాక్ట్ కార్మికులకు అప్పగించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని వారు మండిపడుతున్నారు. మరమ్మత్తులు జరుగుతున్న సమయంలో సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం, అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపిస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు మరియు బాధితుడి బంధువులు డిమాండ్ చేస్తున్నారు.



డిల్లీ లోని అశోక్ హోటల్ లో సహచర ఎమ్మెల్యేలతో మరియు తెలంగాణ మంత్రి దాన్సారి సీతక్క తో పాటు పాల్గొన్న పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే,టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు

# టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన నంద్యాల ఎంపీ బైరెడ్డి.శబరమ్మకు శుభాకాంక్షలు

**ఆత్మకూరు ఉత్తేజిత**



సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్. . పాములపాడు:-నూతనంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన నంద్యాల ఎం.పీ-డాక్టర్ బైరెడ్డి శబరమ్మ కి, సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడ్ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో గ్రామస్తుల మధ్యన భారీ కేక్ ను కటింగ్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. . ఈ సందర్భంగా సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలుగుదేశం పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన నాయకత్వాన్ని గుర్తించి, నూతన కమిటీలో అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడు కి, నారా లోకేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజల మల్లీ, చిన్న అంబయ్య, అమృత, గ్రామ ప్రజలు, పెద్దలు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ద ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్దంగా లేదు.

# దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

అమరావతి:భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకుపోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన

అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదంగా మిగిలిపోదని.. అది మన నాగరికతకు బలమైన శక్తిగా నిలుస్తుందన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల టాపర్ గా చాకలి రోహిణి

**ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 16 సి.బెళగల్**




మండలంలో బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో సి. బెళగల్ మండల టాపర్ గా సి. బెళగల్ మండలంలోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్( ఎంపీసీ ) రెండవ సంవత్సరం చదివి పరీక్ష ఫలితాలలో 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించి, సి.బెళగల్ మండల ప్రభుత్వ కళాశాలల టాపర్ గా ఉత్తమ ఫలితాలు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని, కళాశాల ప్రిన్సిపల్ వంశి మోహన్ , తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. చాకలి రోహిణి ఇలాంటి ఫలితాలు ఇంకా ఎన్నో సాధించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటానని, ప్రిన్సిపల్ తెలిపారు.

# డోన్ లో షిరిడీ సాయిబాబా ను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా

**డోన్, ఏప్రిల్ 16, ఉత్తేజిత:**



నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో జాతీయ రహదారి పక్కన వెలసిన సద్గురు షిరిడి సాయిబాబా దేవాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా దర్శించుకున్నారు. సాయిబాబాకు భక్తిశ్రద్ధలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి,షిరిడీ సాయి బాబా కమిటీ సభ్యులు చాటకొండ శ్రీనివాసులు,కందుకూరి పార్థసారథి,ఆలా మల్లిఖార్జున రెడ్డి,కొండ సురేష్, ఈ.శ్రీరాములు గౌడ్ తదితరులు ఆలయ మర్యాదలతో సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అదేవిధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను జిల్లా కలెక్టర్ గనియాకు అందజేశారు.

# పథకాల అమలులో వేగం పెంచాలి

**ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశం**

**డోన్, ఏప్రిల్ 16, ఉత్తేజిత:**



డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న క్లబ్ హౌస్‌లో గురువారం మెప్మా ఆర్‌పీలు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

నంద్యాల జిల్లా పీడీ వెంకట దాస్ మరియు డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రగతి నివేదికలు, అలాగే ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు కావాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా సంఘాలు, స్వయం ఉపాధి అవకాశాలు, మరియు పేదల ఆర్థికాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

మెప్మా కార్యకలాపాలపై మాట్లాడుతూ, పట్టణ పేదల ఆర్థికాభివృద్ధి మరియు మహిళల సాధికారతలో మెప్మా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరచడంలో సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసించారు.

# పీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బులు తీస్తున్నారా?



ఉద్యోగం చేసే అందరికీ పీఎఫ్ అకౌంట్ ఉంటుందన్న విషయం తెలిసిందే. దీనిని ఈపీఎఫ్ఓ నిర్వహిస్తుంటుంది. అయితే దీనిపై కేంద్రం వార్షిక ప్రాతిపదికన వడ్డీ చెల్లిస్తుంటుంది. మరి చాలా మంది పీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు చూస్తుంటారు. అయితే ఈ సమయంలో మీరు చేసే కొన్ని మిస్టేక్స్‌తో ఆ డబ్బులు రాకపోవచ్చు.

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్.. ఉద్యోగం చేసే దాదాపు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఈపీఎఫ్ఓ ఆధ్వర్యంలో ఇది నడుస్తుంది. ఉద్యోగుల వేతనాల్లో నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్‌కు బదిలీ అవుతుంది. ఇదే సమయంలో యాజమాన్యం కూడా అంతే మొత్తంలో పీఎఫ్ ఖాతాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. ఇక పీఎఫ్ ఖాతాలోని నగదుపై వడ్డీ వస్తుంది. కేంద్రం ప్రస్తుతం వార్షికంగా 8.15 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. పీఎఫ్ అకౌంట్లో నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చు. వేర్వేరు కారణాలతో ఫలానా దానికి ఇంత శాతం అని ఉంటుంది. దీనిని నేరుగా ఈపీఎఫ్ఓ మెంబర్స్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. అయితే మీరు చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లతో మీ అప్లికేషన్ తిరస్కరణకు గురికావొచ్చు. అవేంటో చూద్దాం.

మీరు క్లెయిమ్‌లో పేర్కొన్న సమాచారం .. ఈపీఎఫ్ డేటాబేస్‌లో ఉన్న దానితో సరిపోలకపోవచ్చు. అప్పుడు ఆ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుంది. అందుకే మీరు డీటెయిల్స్ అన్నీ ఎంటర్ చేశాక.. ఒకసారి క్రాస్ చెక్ చేసుకోవడం మంచిది. ఎక్కువగా ఇది పేరు, పుట్టిన తేదీ, జాయినింగ్ తేదీ, సంస్థను వీడే తేదీ, బ్యాంక్ అకౌంట్ నంబర్, ఇ-కేవైసీ సరిగా లేకపోవడం వంటి కారణాలతో మీ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుందని చెప్పొచ్చు.

ఈపీఎఫ్ విత్‌డ్రాయల్ క్లెయిమ్ రిజెక్ట్ అయ్యేందుకు కారణాలేంటి? వీటిని ఎలా కరెక్షన్ చేసుకోవాలో చూద్దాం. ఈపీఎఫ్ రికార్డుల్లో ఆధార్ కార్డులో ఉన్న మాదిరి పేరు ఉంటుంది. అది మీరు క్లెయిమ్‌లో సరిగా పేర్కొన్నారో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ మీ పేరులో మిస్టేక్ ఉన్నట్లయితే మీరు జాయింట్ డిక్లరేషన్ సమర్పించాలి. డేట్ ఆఫ్ బర్త్‌లో మిస్‌మ్యాచ్ అయితే కూడా క్లెయిమ్ తిరస్కరిస్తుంది ఈపీఎఫ్ఓ. అప్పుడు ఈపీఎఫ్ఓ రికార్డుల్లో లేదా ఆధార్‌లో ఉన్న మాదిరిగా పుట్టిన తేదీని అప్‌డేట్ చేసుకోవడం మంచిది.ఈపీఎఫ్ఓ రికార్డుల్లో మీ కేవైసీ పూర్తి చేసుకోవాలి. అంటే మీ నో యువర్ కస్టమర్ ప్రాసెస్ పూర్తయితేనే క్లెయిమ్ యాక్సెప్ట్ చేస్తుంది. మీ భాగస్వామి కాకుండా వేరొకరితో కలిసి జాయింట్ బ్యాంక్ అకౌంట్ ఉన్న పక్షంలోనూ పీఎఫ్ క్లెయిమ్ తిరస్కరణకు గురికావొచ్చు. ఈపీఎఫ్ఓ .. ఇండివిడ్యువల్ బ్యాంక్ అకౌంట్ లేదా మీ జీవిత భాగస్వామితో కలిసి ఉన్న జాయింట్ బ్యాంక్ అకౌంట్లో డబ్బులేస్తుంది. బ్యాంక్ అకౌంట్ వివరాలు కూడా సరిగా ఉండాలి. వీటిల్లో బ్యాంక్ అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, బ్యాంక్ పేరు, బ్రాంచ్ డీటెయిల్స్ సరిపోలాలి. విలీనం కారణంగా బ్యాంక్ పేరు లేదాలో ఏదైనా మారితే క్లెయిమ్ చేయకముందే ఈపీఎఫ్ఓ రికార్డుల్లో వాటిని అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతో ఈపీఎఫ్ఓ లింక్ చేయని పక్షంలో కూడా క్లెయిమ్ రిజెక్ట్ అవుతుంది. అందుకే ఈ ప్రక్రియ కూడా ముందే చేసుకోవడం ఉత్తమం. సంస్థలో చేరిన తేదీ.. సంస్థ నుంచి బయటికి వచ్చిన తేదీ వంటి వివరాలు కూడా సరిగా ఎంటర్ చేయాలి. వీటిల్లో ఏదైనా పొరపాట్లు ఉంటే సదరు సంస్థను సంప్రదించి వివరాలు అప్డేట్ చేసుకోవాలి. విత్‌డ్రాయల్ ఫారం కూడా సరైనది ఎంచుకోవాలి. రాంగ్ అప్లికేషన్ ఫాంతో మీ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుంది.

# 2024లో డబ్బు పరంగా తప్పులు అస్సలు చేయొద్దు..!

కొత్త ఏడాది 2024 మరికొన్ని రోజుల్లోనే ప్రారంభం కానుంది. గత ఏడాదిలోని తప్పులను సరిదిద్దుకుని కొత్త ఏడాదిలో ఆర్థికంగా ముందుగు వెళ్లాలని చాలా మంది ప్లాన్ చేసుకుంటారు. అలా మీరు కూడా ఈ కొత్త ఏడాదిలో అస్సలు చేయకూడని 6 తప్పులు ఉన్నాయి.

2023 చివరి నెల అప్పుడే సగం రోజులు అయిపోయాయి. మరో 15 రోజుల్లో 2024 కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాం. చాలా మంది కొత్త ఏడాదిలో కొత్త లక్ష్యాలు పెట్టుకుంటారు. వాటిని సాధించేందుకు ప్రణాళికలు రచిస్తుంటారు. ఆర్థికంగా గత ఏడాదిలో చేసిన తప్పులను సరిచేసుకుని ముందుకు వెళ్లాలనుకుంటారు. మరి మీరు 2023లో నిర్దేశించుకున్న ఆర్థిక లక్ష్యాలు చేరుకున్నారా? లేదా? అనేది ఓసారి పరిశీలించుకోండి. ఆర్థిక పరంగా తీసుకున్న నిర్ణయాల్లో మంచి, చెడులు విశ్లేషించుకోండి. అప్పుడే కొత్త ఏడాదిలో ఆర్థిక లక్ష్యాలను అందుకునే అవకాశాలు మెరుగవుతాయి. డబ్బుల విషయంలో 2024లో కచ్చితంగా చెక్ పెట్టాల్సిన ఈ 6 కామన్ ఫైనాన్షియల్ మిస్టేక్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.



రుణం తీసుకోవడం అనేది ఎప్పటికీ ఒక భారమే. మీరు ఏదైనా లోన్ తీసుకుని ఉంటే 2024లో దానిని తీర్చేయాలనే లక్ష్యం పెట్టుకోండి. ఆ లోన్ క్లియర్ చేయడం వల్ల నెల వారీ ఆర్థిక భారం నుంచి విముక్తి లభిస్తుంది. సకాలంలో చేసే లోన్ రీపేమెంట్లు మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరుస్తాయి. అది ఒత్తిడిని తగ్గిస్తుంది.

ఇన్సూరెన్స్ విస్మరించడం మంచిది కాదు.. ఇంటి పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే అతనిపై ఆధారపడిన కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ఆర్థిక భరోసా కల్పిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ వైద్య ఖర్చులను భర్తీ చేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరికీ ఈ రెండూ చాలా కీలకం. ఇప్పటి వరకు ఎలాంటి ఇన్సూరెన్స్ లేకపోతే 2024లో అయినా ఈ పాలసీలు తీసుకోండి.

ట్యాక్స్ ప్లానింగ్‌లో నిర్లక్ష్యం.. ట్యాక్స్ లు చెల్లించడం ఆలస్యమైనా, గడువులోగా చెల్లించకపోయినా పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది. ట్యాక్సుకు సంబంధించిన పనులు ముందే ప్లాన్ చేసుకుంటే అవకాశం ఉన్న ట్యాక్స్ సేవింగ్ అవకాశాలను అందుకోవచ్చు. వాయిదా వేయడం వల్ల అవసరమైన దానికంటే ఎక్కువ పన్నులు చెల్లించాల్సి రావచ్చు.

ఎమర్జెన్సీ ఫండ్.. ఒక్కోసారి ఊహించని ఖర్చులు ఎదురవుతుంటాయి. వాటిని తీర్చేందుకు ఎమర్జెన్సీ ఫండ్‌ను తప్పనిసరిగా పక్కన పెట్టుకోవాలి. మెడికల్ బిల్లులు, కారు రిపేర్లు సహా ఉద్యోగం కోల్పోయినప్పుడు ఎమర్జెన్సీ ఫండ్ ఆదుకుంటుంది. అత్యవసర సమయంలో క్రెడిట్ కార్డ్‌లు, బ్యాంకు రుణాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. అందుకే 3- 6 నెలల జీవన వ్యయానికి సరిపడా మొత్తాన్ని ఆదా చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి.



గుడ్డిగా పెట్టుబడి పెట్టవద్దు..

భారీ లాభాలు పొందాలనే ఆశతో ఎలాంటి విషయాలు తెలుసుకోకుండానే గుడ్డిగా పెట్టుబడి పెట్టడం సరైన నిర్ణయం కాదు. దీనికి బదులుగా మీ లక్ష్యాలకు తగ్గట్లు సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్స్ మార్గాలను ఎంపిక చేసుకోవాలి. పదవీ విరమణ కోసం, ఇంటి కొనుగోలు కోసం, పిల్లల ఉన్నత చదువులు.. ఇలాంటి అవసరాలకు ప్రత్యేకంగా మనీ సేవ్ చేయాలనుకుంటే.. టైమ్ లైన్, రిస్క్ టాలరెన్స్‌కు సరిపోయే ఇన్వెస్ట్‌మెంట్‌లను సెలక్ట్ చేసుకోవచ్చు. ఎంత త్వరగా పదవీ విరమణ కోసం పొదుపు చేయడం ప్రారంభిస్తే.. మలి వయసులో ఆర్థికంగా అంతే బలంగా ఉంటారు. చిన్న వయస్సులో ఉన్నప్పటికీ, రిటైర్‌మెంట్ ప్లానింగ్ అస్సలు వాయిదా వేయకండి. ఈ విషయంలో మీరు వేసే ప్రతి చిన్న అడుగు దీర్ఘకాలంలో ఊహించని ఫలితాలను అందిస్తుంది.

# ఫారెన్ టూర్ వెళ్తున్నారా?

విహార యాత్రలకు వెళ్తున్నారా? ఏ దేశం వెళ్లాలి, ఎన్ని రోజులు ఉండాలి అనే అన్ని ఏర్పాట్లూ చేసుకున్నారా? మరి విదేశాల్లో ఏదైనా అనుకోని కష్టం వస్తే ఆదుకునే ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోవడం మర్చిపోవద్దు. ప్రస్తుత రోజుల్లో విదేశీ టూర్లు వెళ్తున్న వారి సంఖ్య పెరిగింది. ఒక్కో సీజన్‌లో ఒక్కో దేశం వెళ్లి సరదాగా గడిపి వచ్చేందుకు ఇష్టపడుతున్నారు. అనుకున్నదే తడవుగా విమానం ఎక్కేస్తున్నారు. అయితే, విదేశాలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు మెడికల్ ఎమర్జెనీ ఎదురుకావచ్చు. కొన్నిసార్లు తమ విలువైన వస్తువులు పోగొట్టుకోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఆదుకుని, ఆర్థిక నష్టాన్ని ట్రావెల్ ఇన్సూరెన్స్ భర్తీ చేస్తుంది. డిసెంబరు- జనవరి నెలల్లో ఈ ఇన్సూరెన్స్ అవసరం అధికంగా ఉంటుందని పలు నివేదికలు చెబుతున్నాయి. అంతే కాదు కొన్ని దేశాలకు వెళ్లాలంటే ప్రయాణ బీమా తప్పనిసరి కూడా. మరి అలాంటి ముఖ్యమైన ట్రావెల్ ఇన్సూరెన్స్ మర్చిపోవద్దు. మన దేశం నుంచి ప్రతి ఏటా వేలాదిమంది స్టూడెంట్స్, పర్యటకులు, వ్యాపారవేత్తలు విదేశాలకు వెళ్తుంటారు. వారి అవసరాలకు తగ్గట్టుగా ట్రావెల్ ఇన్సూరెన్స్ పాలసీలు అందుబాటులో ఉంటాయి. ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఎప్పుడైనా రావచ్చు. అందుకు రక్షణ కల్పించే పాలసీ తీసుకోవాలి. అన్ని రకాల చికిత్సలకూ ఇది వర్తించాలి. సాధారణంగా ప్రయాణ బీమా తక్కువ ప్రీమియానికే లభిస్తాయి. ఒకేసారి కుటుంబం మొత్తానికి తీసుకోవచ్చు. ఒకే పాలసీతో ఎన్నో ప్రయాణాలకు ఉపయోగపడే విధంగానూ ఉంటాయి. ఇలాంటి పాలసీలు ముఖ్యంగా వ్యాపారవేత్తలకు సరిపోతాయని చెప్పవచ్చు. ఒకటికి మించి దేశాలకు ప్రయాణించే వారు ఆయా దేశాలన్నింటిలోనూ వర్తించేలా ఒకే పాలసీని తీసుకోవచ్చు.



ఆర్థిక భద్రత.. ప్రయాణాల్లో చాలామందికి ఎదురయ్యే అనుభవం.. సరైన సమయానికి సామగ్రి అందకపోవడం. ఇలాంటి సమయాల్లో ప్రయాణ బీమా వారికి నష్ట పరిహారం అందిస్తుంది. పర్యటకులూ తమ సామగ్రి అందకపోతే.. బీమా కంపెనీ ఇచ్చే పరిహారంతో కొత్త వాటిని కొనుగోలు చేయొచ్చు. విదేశీ ప్రయాణాలే కాకుండా, దేశీయంగా పర్యటించేటప్పు డూ ఈ బీమా పాలసీని కొనుగోలు చేయొచ్చు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల ద్వారా ఇన్సూరెన్స్ పాలసీలను సులభంగా కొనుగోలు చేయొచ్చు. ఇన్సూరెన్స్ కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీకు కావాల్సిన విధంగా పాలసీని ఎంపిక చేసుకోవచ్చు. ప్రయాణ వ్యవధి, ఎంత మొత్తానికి బీమా కావాలి, ప్రయాణం రద్దు, ఆరోగ్య అవసరాల్లాంటివన్నీ పాలసీలో ఉండేలా చూసుకోవాలి. ఇన్సూరెన్స్ కంపెనీలు ఆయా దేశాల్లోని కొన్ని ఆసుపత్రులతో ఒప్పందం చేసుకొని ఉంటాయి. ఆ జాబితాను ఒకసారి చెక్ చేయాలి. ప్రయాణ బీమా తీసుకునేటప్పుడు మీ పర్యటన రోజులన్నింటికీ వర్తించేలా చూసుకోవాలి. ప్రయాణం ప్రారంభమై ఇంటికి తిరిగి వచ్చేదాకా పాలసీ కొనసాగేలా ఉండాలి. మినహాయి ంపులు, పరిమితులు ముందే తెలుసుకోవాలి. ముందస్తు వ్యాధుల చికిత్సకు వర్తిస్తుందా లేదా చూసుకోండి. కొన్ని ప్రాంతాలకు వెళ్లినప్పుడు ప్రత్యేక అవసరాలు ఉండొచ్చు. వాటికీ పాలసీ వర్తించేలా చూసుకోవాలి. ఏ క్షణమైనా మీకు సేవలను అందించేలా సహాయ కేంద్రాలు పనిచేస్తాయా? మీరు వెళ్లే ప్రాంతాల్లో ఎన్ని ఆసుపత్రులతో ఒప్పందాలున్నాయి అనే విషయాన్ని ముందే తెలుసుకోవడం మంచిది.



# మహిళా జడ్జికి సీనియర్ల లైంగిక వేధింపులు..

ఆత్మహత్యకు అనుమతి కోరుతూ సీజేఐకి లేఖ

ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తారు. అలాంటింది అక్కడ న్యాయపీఠంపై ఉన్న న్యాయమూర్తికే అన్యాయం జరిగింది. ఆమె తన గోడును వెళ్లబోసుకుంటే ఉన్నత న్యాయస్థానాలు పట్టించుకోలేదు. దీంతో తనకు చావే శరణ్యమని భావించిన ఆమె.. ఆత్మహత్యకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అటు, సీజైఐ కూడా తీవ్రంగా స్పందించి, తక్షణమే నివేదిక ఇవ్వాలన్నారు.

పని ప్రదేశంలో సీనియర్ల నుంచి లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నానని, తనను ఆత్మహత్యకు అనుమతించాలని కోరుతూ ఓ మహిళా న్యాయమూర్తి.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బహిరంగంగా లేఖ రాయడం కలకలం రేగుతోంది. ఉత్తర్ ప్రదేశ్‌లో జరిగిన ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్రంగా స్పందించారు. తక్షణమే ఈ వ్యవహారంపై నివేదికను అందజేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. బాధిత న్యాయమూర్తి రాసిన లేఖ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

యూపీలోని బాందా జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఓ మహిళా సివిల్ జడ్జి తన లేఖలో 'సామాన్యులకు న్యాయం చేసేందుకు న్యాయ వృత్తిలో చేరిన నేను.. ఇప్పుడు అదే న్యాయం కోసం ప్రతి తలుపు తట్టాల్సి వస్తోంది.. గత కొన్ని నెలలుగా జిల్లా న్యాయమూర్తి, ఆయన అనుచరులు నాపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. నన్ను పురుగు కంటే హీనంగా చూస్తున్నారు. రాత్రి పూట జిల్లా న్యాయమూర్తిని ఒంటరిగా కలవమంటున్నారు.. దీనిపై ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన లేదు' అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

'లైంగిక వేధింపుల అంశాన్ని ఈ ఏడాది జులైలో హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీ దృష్టికి తీసుకెళ్లాను. కానీ, ఎలాంటి ఉపయోగం లేదు. ఈ కేసులో సాక్షులు ఆ జిల్లా న్యాయమూర్తి కింద పనిచేసేవారే.. వాళ్లు తమ బాస్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పగలరని నేను ఎలా నమ్మగలను? అందుకే దర్యాప్తు పూర్తయ్యేంత వరకు సదరు న్యాయమూర్తిని బదిలీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశా. కానీ, సెకన్ల వ్యవధిలో నా అభ్యర్థనను తిరస్కరించారు. ఏడాదిన్నరగా నేనో జీవచ్ఛవంలా బతుకుతున్నా.. బతికుండి ప్రయోజనం లేదు.. గౌరవప్రదంగా చనిపోయేందుకు నాకు అనుమతినివ్వండి' అంటూ ఆమె వాపోయారు.

ఈ లేఖ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సీజేఐ దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన జస్టిస్ చంద్రచూడ్ చర్యలు చేపట్టారు. తక్షణమే తనకు నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ ఎం కుర్హేకర్‌ను ఆదేశించారు. దీంతో ఆ మహిళా జడ్జ్ ఫిర్యాదు, దానిపై విచారణకు సంబంధించిన మొత్తం వివరాలను సమర్పించాలని అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కుర్హేకర్ లేఖ రాశారు. ఈ బహిరంగ లేఖను హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లినట్లు గురువారం రాత్రి సెక్రటరీ జనరల్ ఫోన్‌లో సమాచారం అందించారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. న్యాయమూర్తికే ఇలా జరిగితే.. సామాన్యుల పరిస్థితి ఏంటని మండిపడుతున్నారు.

# 14 దేశాల జాతీయ అవార్డులు అందుకున్న విశ్వగురు!

ప్రధాని నరేంద్ర మోదీ ఛరిష్మా, ఖ్యాతి, ఆయన ఫాలోయింగ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరు మారుమోగిపోతూ ఉంటుంది. ఈ క్రమంలోనే ఎన్నో దేశాలు ప్రధాని మోదీని అవార్డులతో సన్మానించాయి. ఈ క్రమంలోనే ఈ పదేళ్లలో 14 దేశాలు జాతీయ అవార్డులు అందుకున్నట్లు తాజాగా కేంద్రం వెల్లడించింది.

నరేంద్ర మోదీ. ఇప్పుడు ఈ పేరు వింటే కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో కూడా ఒక బ్రాండ్. 2014 లో తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ.. ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో మరోసారి గెలిచి రెండోసారి ప్రధానిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని అటు నరేంద్ర మోదీ, ఇటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఎదురుచూస్తున్నారు. అయితే ప్రధానిగా పాలన సాగించిన ఈ 10 ఏళ్లలో భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఎంతో ఖ్యాతిని గడించారు. ఈ క్రమంలోనే చాలా దేశాలు తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారాలను ప్రధాని నరేంద్ర మోదీకి బహూకరించాయి. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్‌తో సహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి గుర్తింపుగా వివిధ దేశాలు ఆయనకు అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారు. 2014 లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించి నప్పటి నుంచి 14 దేశాల అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభకు వెల్లడించింది. విదేశాంగ శాఖ సహాయమంత్రి వి మురళీధరన్ ఒక ప్రశ్నకు సమాధానమి చ్చారు. 2018లో ఐక్యరాజ్యస మితి అత్యున్నత పర్యావరణ అవార్డును ప్రధాని మోదీ అందుకున్నారని మురళీధరన్ వెల్లడించారు.ఇక భారత ప్రధానికి వివిధ దేశాలు అత్యున్నత పురస్కారాలను అందిం చడం అనేది ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ స్థాయిలో నరేంద్ర మోదీ చూపించిన రాజనీ తిజ్ఞత, నాయకత్వానికి స్పష్టమైన గుర్తింపు అని పేర్కొన్నారు. ఇది అంతర్జాతీయ వేదికపై గ్లోబల్ సౌత్‌కు మద్దతివ్వడం.. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను చేరుకోవడంతో సహా ప్రధానమంత్రి నాయకత్వంలో భారత్ గుర్తింపును ప్రతిబింబిస్తుందని కేంద్ర మంత్రి వి మురళీధరన్ తెలిపారు.



2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోదీ అందుకున్న అవార్డులు- ఇచ్చిన దేశాలు.. 2016 లో ఆఫ్ఘనిస్తాన్ స్టేట్ ఆర్డర్ ఆఫ్ ఘాజీ అమీర్ అమానుల్లా ఖాన్ అవార్డు 2018 ఫిబ్రవరిలో పాలస్తీనా నుంచి గ్రాండ్ కాలర్ పాలస్తీనా.. 2018 అక్టోబర్లో ఐక్యరాజ్యసమితి నుంచి యూఎన్ ఛాంపియన్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు.. 2019 ఏప్రిల్‌లో యూఏఈ నుంచి ఆర్డర్ ఆఫ్ జాయెద్ 2019 ఏప్రిల్‌లో రష్యా నుంచి ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ.. 2019 జూన్‌లో మాల్దీవులు నుంచి ఆర్డర్ ఆఫ్ ది డిస్టింగ్విష్డ్ రూల్ ఆఫ్ ఇజుద్దీన్.. 2019 ఆగస్ట్‌లో బహ్రెయిన్ నుంచి కింగ్ హమద్ ఆర్డర్ ఆఫ్ ది రినైసెన్స్.. 2020 డిసెంబర్‌లో సంయుక్త రాష్ట్రాలు నుంచి లెజియన్ ఆఫ్ మెరిట్ 2021 డిసెంబర్‌లో భూటాన్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది డ్రాగన్ కింగ్.. 023 మేలో ఫిజీ నుంచి ఆర్డర్ ఆఫ్ ఫిజీ.. 2023 మేలో పాపువా న్యూ గినియా నుంచి ఆర్డర్ ఆఫ్ లోగోహు.. 2023 జూన్‌లో ఈజిప్ట్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది నైలు.. 2023 జూలైలో ఫ్రాన్స్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్.. 2023 ఆగస్ట్‌లో గ్రీస్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆనర్

# నిందితులను మళ్లీ పార్లమెంటుకు తీసుకురానున్న పోలీసులు

అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉండే పార్లమెంటులోకి దుండగులు చొరబడటం.. ఏకంగా లోక్‌సభలోకే వెళ్లి స్మోక్ దాడి చేయడం.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాం శంగా మారింది. అయితే ఈ ఘటనకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు.. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా వైఫల్యాన్ని సీన్ రీక్రియేషన్ చేయాలని భావిస్తున్నారు.

పార్లమెంటుపై బుధవారం జరిగిన దాడి యావత్ దేశాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేసింది. అత్యంత భద్రత గల పార్లమెంటులోకి చొరబడిన ఆగంతకులు స్మోక్ దాడి చేసి నినాదాలు చేయడంతో తీవ్ర భద్రతా ఉల్లంఘన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పార్లమెంటు ఆవరణ, లోక్‌సభలో జరిగిన స్మోక్ దాడిని రీ క్రియేషన్ చేయాలని ఢిల్లీ పోలీసులు యోచిస్తున్నారు. అయితే ఘటన జరిగిన రోజే చేయాలని భావించినా అప్పుడు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగుతుండటంతో భద్రత దృష్ట్యా ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అయితే శని, ఆది వారాల్లో పార్లమెంటు సమావేశాలు లేనందున ఆ రోజుల్లో సీన్ రీక్రియేషన్ చేయాలని ఢిల్లీ పోలీసులు భావిస్తున్నారు.

పార్లమెంట్ లోపల, బయట కలర్ స్మోక్ వదిలిన ఘటనకు సంబంధించి.. ఈ దాడికి మాస్టర్ మైండ్‌గా భావిస్తున్న లలిత్ ఝా సహా ఆరుగురు నిందితులను ఇప్పటికే ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు దర్యాప్తు సందర్భంగా లలిత్ ఝాను పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇక సాగర్ శర్మ, మనోరంజన్, నీలం కౌర్, అమోల్ షిండే ఢిల్లీ పోలీసుల కస్టడీలో ఉన్నారు. అయితే డిసెంబర్ 13 వ తేదీన పార్లమెంటులో జరిగిన కలర్ స్మోక్ ఘటనను రీక్రియేట్ చేయాలని ఢిల్లీ పోలీసులు యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. లలిత్ ఝాతో పాటు సాగర్ శర్మ, నీలం కౌర్, మనోరంజన్, అమోల్ షిండేలను శని లేదా ఆది వారాల్లో పార్లమెంట్ వద్దకు తీసుకెళ్లి సీన్ రీక్రియేషన్ చేయనున్నట్లు తెలుస్తోంది.

4 అంచెల భద్రత, ఫుల్ బాడీ స్కానర్‌లను తప్పించుకొని నిందితులు కలర్ స్మోక్‌ను లోక్‌సభలోకి ఎలా తీసుకెళ్లరు.. లోక్‌సభలో తమ ప్రణాళికను ఎలా అమలు చేశారనే విషయాలను తెలుసుకునేందుకు ఈ సీన్ రీక్రియేషన్ ఉపయోగపడుతుందని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు పేర్కొన్నారు. అయితే బుధవారమే ఈ సీన్ రీక్రియేషన్ చేపట్టాలని ఢిల్లీ పోలీసులు భావించినప్పటికీ.. సభా కార్యకలాపాలు కొనసాగడం వల్ల అది సాధ్యం కాలేదు. శని, ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశాలు లేకపోవ డంతో ఆ రోజుల్లో సీన్ రీక్రియేషన్ చేపట్టాలని పోలీసులు యోచిస్తున్నరు. ఈ సీన్ రీక్రియేష న్‌తో పాటు నిందితుల నుంచి మరిన్ని విష యాలు రాబట్టేందుకు ఢిల్లీ పోలీసులు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిందితులు.. సోషల్ మీడియాలో పరిచయం చేసుకుని.. గురుగ్రామ్‌లో వారు కలుసుకున్న ఫ్లాట్‌కు తీసుకెళ్లనున్నారు. అయితే పార్లమెంటుపై దాడి చేయడానికి ఆ ఫ్లాట్‌లోనే వారు ప్లాన్ రూపొందించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మరోవైపు నిందితులు గత 15 రోజుల్లో ఎవరెవరికి ఫోన్ చేశారన్న జాబితాను కూడా పోలీసులు తయారు చేశారు. ఆ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వారందరికీ ఫోన్లు చేసి విచారించ నున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు కుట్ర పన్నింది ఆరుగురేనా.. లేకా వీరి వెనుక ఇంకె వరైనా పెద్ద వ్యక్తులు ఉన్నారా అనే కోణంలోనూ ఢిల్లీ పోలీసుల దర్యాప్తు కొనసాగు తోంది. పార్లమెంటుపై దాడి చేసిన ఘటనలో ముందు ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఈ కుట్రకు మాస్టర్ మైండ్ అని భావిస్తున్న ఆరో నిందితుడు లలిత్ ఝా గురువారం రాత్రి పోలీసుల ఎదుట లొంగిపో యాడు. దీంతో అతడిని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు పార్లమెంట్‌లో అలజడి సృష్టించిన నలుగురు నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఏడు రోజుల కస్టడీ విధించింది.

# ఐకానిక్ టవర్‌గా అసెంబ్లీ నిర్మాణం

### మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక అప్‌డేట్స్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలుగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల విశిష్టతను, నిధుల సమీకరణను మంత్రి నారాయణ వివరించారు. అమరావతి అసెంబ్లీ భవనాన్ని 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంపైకి ప్రజలు వెళ్లి మొత్తం అమరావతి నగరాన్ని వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అసెంబ్లీ భవనాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

అసెంబ్లీ, హైకోర్టుతో పాటు మరో ఐదు ఐకానిక్ టవర్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఐకానిక్ భవనాలు కాబట్టి సాధారణ భవనాల కంటే వీటికి ఖర్చు కొంత ఎక్కువగా

ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని ఐకానిక్ భవనాల రేట్లతో పోల్చి వీటిని చూస్తున్నామని, ఎస్ఆర్ (÷ూఖీ) రేట్ల ప్రకారం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని పనుల కోసం భారీ ఎత్తున నిధులను ప్రభుత్వం సమకూర్చుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్లు సమకూర్చుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

### యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు

### లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్స్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷-లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి

స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

## క్షయతో మూడు నిముషాలకో

# ఇద్దరు మృతి

ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది.భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు

నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు.సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలించడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి. సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. చికిత్స సమయంలో ధూమపానం మరియు మద్యపానం చేయవద్దు. మీరు మందులు తీసుకునేటప్పుడు ధూమపానం చేస్తే, అది మీ చికిత్సను ప్రభావితం చేయవచ్చని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. చికిత్సకు కొన్ని మందులు కాలేయానికి హాని చేస్తాయి. వీటిని తీసుకుంటూ మద్యం సేవించడం వల్ల కాలేయంపై అదనపు భారం పెరుగుతుందని అంటున్నారు. ఏదేమైనా చికిత్స చేయించుకోవడం, వ్యాధిని గుర్తించడం, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడడం వంటి వాటి వల్ల వ్యాధిని అరికట్ట వచ్చని అంటున్నారు. కేంద్రం కూడా క్షయ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం






### డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం

### దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం

న్యూఢిల్లీ: నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది.ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ఎ÷-లాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, అల్ ఇండియా రేడియాలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్లవచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది ఎన్నికల పక్రియలో పారదర్శకతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే..!










మన ఎముకలు మంచి చేవగా, దృఢంగా ఉంటేనే మన శరీరం కూడా బలంగా ఉంటుంది. ఎముకలు బలహీనమైతే పెళుసుగా మారిపోతే చిన్న చిన్న కుదుపులు, దెబ్బలకు కూడా చిటుక్కున విరిగిపోతుంటాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఎముకలు పలు రకాల అనారోగ్యాలకు గురవుతూ.. బలహీనపడుతుంటాయి. మన ఎముకలను ఆరోగ్యంగా, దృడంగా ఉంచుకోవడానికి.. పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన ఎముకలకు తగినంత కాల్షియం, విటమిన్ డి తీసుకోవడం చాలా ముఖ్యం. మన ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచే.. హెల్తీ.. టేస్టీ.. డ్రింక్స్ గురించి ఈ స్టోరీలో చూద్దాం.

పాలు... పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. వెన్న తొలగించిన పాలు తీసుకుంటే.. రోజూవారీ అవసరమైన 30 శాతం కాల్షియం శరీరానికి అందుతుంది. అంతేకాదు, పాలలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. విటమిన్ కాల్షియంను సమర్థవంతంగా గ్రహిస్తుంది. మీరు ప్లాంట్ బేస్డ్ మిల్క్ కూడా తీసుకోవచ్చు. రోజూ ఒక గ్లాస్ పాలు తాగితే.. ఎముకలు దృఢంగా ఉంటాయి.

సోయా పాలు... పాలకు తగిన పోషకాల ప్రత్యామ్నాయం సోయాపాలు. ఎండిన సోయా బీన్స్‌ని నీళ్లల్లో నానబెట్టి ఈ పాలను తీయవచ్చు. లాక్టోజ్ పడనివాళ్లు కూడా దీన్ని ప్రయత్నించవచ్చు. సోయాపాలలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని రక్షించడానికి సహాయపడతాయి. ఈ పాలను తాగితే రక్తనాళాలు బలపడతాయి. మెనోపాజ్ చిక్కులకు పరిష్కారం లభిస్తుంది. దీనిలో తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్‌లూ, చక్కెరా ఉంటాయి.

గ్రీన్ స్మూతీ... మెగ్నీషియం, జింక్ సైతం ఎముక పటుత్వానికి తోడ్పడతాయి. సమతులా హారం తీసుకోవటం ద్వారా ఇవన్నీ లభిస్తాయి. విటమిన్ కె కూడా ముఖ్యమే. ఇది ఎముక ఏర్పడటంలో, గట్టి పడటంలో పాలు పంచుకునే ప్రొటీన్లను ప్రేరేపితం చేస్తుంది. ఎముకలు గుల్ల బారినవారిలో విటమిన్ కె ఎముక సాంద్రత పెరిగేలా చేస్తున్నట్టు, ఎముక విరిగిపోయే ముప్పు తగ్గిస్తున్నట్టు అధ్యయ నాలు పేర్కొంటున్నాయి. పాలకూర, తోటకూర వంటి ఆకు కూరల్లో ఈ పోషకాలు ఉంటాయి. ఆకుకూరలతో గ్రీన్ స్మూతీ చేసుకుని తాగొచ్చు.

బ్రకోలీ జ్యూస్.. బ్రకోలీలో కాల్షియంతో పాటు.. ఎముకల ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు నిండి ఉంటాయి. సి, కె- విటమిన్లూ పీచూ సమృద్ధిగా ఉన్న బ్రకోలీ రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు, ఎముకల సంరక్షణకీ తోడ్పడు తుంది. దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడుతుంది. బ్రకో లీ జ్యూస్ చేసుకుని తాగితే.. ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటా యి.

ఆరెంజ్ జ్యూస్.. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడానికే కాదు.. ఎముకల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. ఎముక పోగు పడటానికి పునాది వేసే ప్రొటీన్ పోచలు ఏర్పడటానికి విటమిన్ సి అత్యవసరం. దీని స్థాయులు ఎక్కువగా గలవారిలో ఎముక సాంద్రత అధికంగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. రోజూ ఒకగ్లాస్ ఆరెంజ్ జ్యూస్ తాగితే.. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బోన్ బ్రోత్‌లో కాల్షియం, మెగ్నీషియంతో పూటు.. మినరల్స్ మెండుగా ఉంటాయి. కొల్లాజెన్ అధికంగా ఉండే ఈ డ్రింక్ ఎముకలకు అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లను అందించడమే కాకుండా, ఎముకల నిర్మాణానికి బలమైన మద్దతును కూడా అందిస్తుంది.

# శీతాకాలం ఈ మాస్క్ అప్లై చేస్తే..



శీతాకాలంలో వాతావరణం ఎఫెక్ట్ జుట్టుపై ఎక్కువ పడుతుంది. ఈ సీజన్‌లో చలిగాలుల ప్రభావం, వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి కారణాల వల్ల జుట్టు పొడిబారుతుంది, అట్టలా మారుతుంది, చిక్కులు కూడా ఎక్కువగా పడుతుంది. హెల్తీ హెయిర్ ఉన్నవారి పరిస్థితే ఇలా ఉంటే.. డ్రై హెయిర్ ఉన్నవారి బాధలు చెప్పనవసరం లేదు. చలికాలంలో చల్లని గాలుల జుట్టులోని నూనె తీసివస్తాయి, జుట్టును డీహైడ్రేట్ చేస్తాయి. ఈ సీజన్‌లో మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మృదువుగా మార్చుకోవడానికి.. కొన్ని న్యాచురల్ హెయిర్ మాస్క్‌లు సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

తేనె, పాలతో.. ఈ సీజన్‌లో డ్రై హెయిర్ సమస్యను దూరం చేయడానికి, చిక్కులు సమస్యను తగ్గించుకోవడానికి.. తేనె, పాల హెయిర్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. తేనె జుట్టుకు తేమనందిస్తుంది. పాలలోని ప్రొటీన్లు, అమినో యాసిడ్స్ మీ జుట్టును లోతుగా హైడ్రేట్ చేస్తాయి. వాటిని మృదువుగా ఉంచుతాయి. జుట్టు చిక్కులు విడదీస్తాయి. మీ మాస్క్ వేసుకోవడానికి.. అరకప్పు పాలలో.. రెండు టేబుల్ స్పూన్ల తేనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు మాస్క్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ఘాడత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ వారానికి రెండుసార్లు వేస్తే.. జుట్టు హెల్తీగా, సిల్కీగా ఉంటుంది. హెయిర్ గ్రోత్‌ను కూడా ప్రోత్సహిస్తుంది.

అరటి పండు, కొబ్బరి నూనెతో.. అరటిపండ్లులోని విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం , సిలికాన్ వంటి పోషకాలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. కొబ్బరి నూనె జుట్టును హైడ్రేటింగ్‌గా ఉంచడంతో పాటు అనేక ప్రయోజనాలు అందిస్తుంది. ఈ మాస్క్ పొడిబారిన జుట్టును పట్టులా మారుస్తుంది, చిక్కులు పడకుండా చేస్తుంది. ఈ మాస్క్ తయారు చేసుకోవడానికి.. బాగా పండిన మెత్తటి అరటి పండులో.. రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టు మాస్క్‌లా అప్లై చేయండి. మీ జుట్టును షవర్ క్యాప్‌తో కవర్ చేసి.. 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.





అవకాడో, కొబ్బరి పాలతో.. అరకప్పు కొబ్బరిపాలలో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల అవకాడో గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కురులకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత మైల్డ్ షాంపూ ఉపయోగించి తలస్నానం చేసి, నాణ్యమైన కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్‌లో మనం ఉపయోగించే అవకాడో కురులకు తగినంత తేమ అందించి అవి ప్రకాశవంతంగా కనిపించేలా చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

కలబంద, ఆలివ్ ఆయిల్ మాస్క్.. కలబంద.. జుట్టుకు పెట్టడం వల్ల జుట్టులో సహజసిద్ధమైన తేమ నిలిచి ఉంటుంది. కలబందను ఆలవ్ ఆయిల్‌తో మిక్స్ చేసి అప్లై చేస్తే... పొడిబారిన, చిట్లిన జుట్టును మృదువుగా ఆరోగ్యంగా మారుస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల తాజా కలబంద గుజ్జులో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ కలపండి. మాడుకు, జుట్టుకు ఈ మిశ్రమాన్ని అప్లై చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనిచ్చి.. గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ స్కాల్ప్‌ను శాంతపరచి, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది.


# డయాబెటిస్ ఉందా..?




డయాబెటిస్.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న అతిపెద్ద ఆరోగ్య సమస్య. మన దేశంలోనూ డయాబెటిస్ కేసులు విస్తృతంగా పెరుగుతున్నాయి. విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. మధుమేహం సైలెంట్ కిల్లర్. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీ, నరాల సమస్యలు, హైపర్‌టెన్షన్, గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లు కారణంగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. అంతేకాగు, జన్యుపరమైన కారణాల వల్ల కూడా షుగర్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. మీ కుటుంబంలో ఎవరైనా.. షుగర్ వ్యాధితో బాధపడుతుంటే, మీకు మధుమేహం ముప్పు పొంచిఉన్నట్లే. మీరు షుగర్ వ్యాధి బారిన పడకుండా.. మరింత శ్రద్ధ తీసుకోవాలసిన అవసరం చాలానే ఉంది. పోషకాహార నిపుణురాలు లీమా మహాజన్ మీరు తీసుకోవాలసిన 5 జాగ్రత్తల గురించి ఇన్‌స్టా గ్రామ్ స్టోరీలో వివరించారు.










తగినంత ప్రొటీన్ తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండటానికి ప్రొటీన్ అత్యవసరం. అమైనో ఆమ్లాలతో కూడిన ఇది కణజాలాల తయారీ, మరమ్మతు, దృఢత్వంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జరిగే జీవక్రియలన్నీ వీటి రూపంలోనే సాగుతాయి. గ నిరోధక వ్యవస్థ సక్రమంగా పని చేయటానికి, హార్మోన్ల నియంత్రణకు, కండరాల దృఢత్వానికివి కీలకం. అంతేకాదు, ప్రొటీన్ మన కడుపును నిండుగా ఉంచి, అతిగా తినకుండా నిరోధిస్తుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. ప్రతిరోజూ మీ శరీర బరువుకు కనీసం 1 గ్రాము ప్రొటీన్ తీసుకోండి.

పిండి పదార్థాలు మనకు శత్రువు కాద కానీ, అతిగా తీసుకోవడం మంచిది కాదు. మీ డైట్‌లో కార్బోహైడ్రేట్లను తక్కువగానే తీసుకోండి. వాటికి బదులుగా, ప్రొటీన్లు, కూరగాయలు, చిక్కుళు ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు మీ ఆహారంలో తీసుకోండి. ఇవి మీ రక్తప్రవాహంలోకి గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడుదల చేస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోండి.. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి.. యాపిల్ సైడర్ వెనిగర్ సహాయపడుతుంది. మీ భోజనానికి 30 నిమిషాల ముందు గ్లాస్ వాటర్‌లో ఒక టేబుల్ స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ మిక్స్ చేసి తీసుకోండి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది, భోజనానంతర చక్కెర స్పైక్‌లను మెయింటేన్ చేస్తుంది.


భోజనానికీ.. భోజనానికీ మధ్య గ్యాప్ ఇవ్వండి.. ప్రతి భోజనం మధ్య 4-5 గంటల గ్యాప్ ఇవ్వండి. రాత్రి 7 గంటల ముందే భోజనం పూర్తి చేసేయడానికి ప్రయత్నించండి. అంతేకాదు, నేట్ క్రేవింగ్స్‌ను అదుపులో ఉంచుకోండి. ఈ ఉపవాస కాలంలో మన శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తుంది, అనవసరమైన బ్లడ్ షుగర్ స్పైక్‌లను నివారిస్తుంది.



రోజూ వ్యాయామం చేయండి.. శారీరకంగా యాక్టివ్‌గా ఉండటానికి ప్రయత్నించండి. 30 ఏళ్ల లోపుంటే పరుగు, జిమ్‌కు వెళ్లవచ్చు..ఆపై వయసు వారు నడక, ఎరోబిక్స్, యోగా లాంటివి చేస్తే ఆరోగ్యం బాగుంటుంది. రోజులో కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేస్తే మంచిదని నిపుణులు అంటున్నారు.








కిచెన్ సరిగ్గా క్లీన్ చేయకపోతే చాలా స్మెల్ వస్తుంటుంది. ఇలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే కిచెన్ స్మెల్ రాకుండా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కిచెన్ సింక్ నుంచి స్మెల్ వస్తుంటే అక్కడ ఉండలేం ఇబ్బందిగా ఉంటుంది. ఇదిలానే ఉంటే కీటకాలు, వైరస్ వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ఎక్కువగా క్లీన్ చేయాలి. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో

# కిచెన్ సింక్ స్మెల్ వస్తుందా..

తెలుసుకోండి.

వెనిగర్.. స్టౌ దగ్గర కిచెన్ వస్తే వెనిగర్ యూజ్ చేస్తే సమస్య తగ్గుతుంది. ఓ కప్పు నీటిలో 3 కప్పుల వెనిగర్ వేసి కాస్తా బేకింగ్ సోడా, నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని పోసి సింక్ క్లీన్ చేయాలి. దీని వల్ల మరకలు, మురికి కూడా దూరమవుతుంది.

నాఫ్తలీన్ బాల్స్.. సింక్‌లోని వాసనని దూరం చేయడానికి ఈ బాల్స్ హెల్ప్ చేస్తాయి. వీటిని మనం బాత్‌రూమ్స్, అల్మారాల్లో పెడతారు. అయితే వీటిని సింక్‌లోపల కాకుండా కింద పైప్ దగ్గర పెట్టండి. దీని వల్ల వాసన దూరమవుతుంది.

నిమ్మ తొక్కలు.. నిమ్మతొక్కలని వాడడం వల్ల సింక్ క్లీన్ అవుతుంది. అందుకోసం నిమ్మరసం పిండి అందులో ఉప్పు వేసి సింక్ వేసి రుద్దండి. అలానే అరగంట ఉంచి తర్వాత క్లీన్ చేస్తే సింక్ క్లీన్ అవుతుంది. మంచి స్మెల్ వస్తుంది.

పెప్పర్‌మింట్ ఆయిల్.. కిచెన్ సింక్ నుండి స్మెల్‌ని దూరం చేసేందుకు పెప్పర్‌మింట్ ఆయిల్ హెల్ప్ చేస్తుంది. స్ప్రే బాటిల్‌లో కొద్దిగా నీరు పోసి అందులో 10 చుక్కల పిప్పరమెంట్ ఆయిల్ వేసి దీనిని స్ప్రే చేయాలి. దీని వల్ల స్మెల్ దూరమవుతుంది.


సబ్బు, బేకింగ్ సోడా, రాక్ సాల్ట్.. సింక్ క్లీన్ చేయడానికి సాధారణంగా సబ్బు, బేకింగ్ సోడా, రాకింగ్ సాల్ట్‌తో క్లీన్ చేయొచ్చు. వీటిని కలిపి కిచెన్ సింక్‌ని క్లీన్ చేయొచ్చు. దీని వల్ల చాలా వరకూ సింక్ క్లీన్ అవుతుంది. స్మెల్ కూడా దూరమవుతుంది.

వేడి నీరు..అదే విధంగా వారానికి ఓ సారైనా వేడి నీరు పోయండి. దీని వల్ల జిడ్డు మరకలు, వ్యర్థాలు బయటకి వెళ్తాయి. దీంతో పాటు డ్రైనేజీ క్లీన్ చేస్తుండాలి. దీని వల్ల సింక్ ఎక్కువగా స్మెల్ రాదు.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది..







చలికాలంలో ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది.. చలికాలంలో స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే చల్లి వాతావరణంలో రంధ్రాలు బిగుతుగా ఉంటాయి. కాబట్టి, చర్మం ఎక్కువగా మురికి లేకుండా, తాజాగా ఉన్నప్పటికీ కొన్ని సమస్యలొస్తాయి. వాటిని దూరం చేసుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో చర్మాన్ని కాపాడుకోవాలంటే ఎలాంటి టిప్స్ పాటించాలో తెలుసుకోండి.

ఎందుకు పొడిబారుతుంది.. చలికాలంలో చర్మ సమస్యలు రావడం చాలా కామన్. చల్లని గాలుల కారణంగా చర్మం నుండి తేమ ఆవిరైపోతుంది. దీంతో స్కిన్ డ్రైగా మారుతుంది. బయట వచ్చే చల్లని ఉష్ణోగ్రతల కారణంగా బాడీ లోపల వేడిని స్టోర్ చేసేందుకు ట్రై చేస్తుంది. దీంతో రక్త ప్రసరణ తగ్గుతుంది. చర్మంలో ఆయిల్ స్రావాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల స్కిన్ డ్రైగా మారతుంది. దీనికోసం చర్మం పొడిబారకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

ఫేస్ ప్యాక్స్.. ఆయుర్వేద ఫేస్ ప్యాక్స్ సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేసి పొడిబారకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. ఆయుర్వేదంలో కొన్ని అత్యుత్తమ ఫేస్‌ప్యాక్స్ ఉన్నాయి. రకరకాల ఫేస్‌ప్యాక్స్‌ని తయారు చేసుకుని వాడొచ్చు.

ఏయే ప్యాక్స్.. ప్యాక్స్‌లో ఎక్కువగా పాలు, బాదం, రోజ్ వాటర్‌తో ప్యాక్ వేసుకోవచ్చు. వీటితో పాటు బొప్పాయి, తేనె, అరటిపండు, కలబంద, పాలు, తేనె, అలోవేరా, మీగడ వీటని ఉపయోగించి ప్యాక్ వేసుకుంటే చాలా వరకూ చర్మంలో తేమ పెరిగి పొడిబారడం తగ్గుతుంది.

ఆయిల్ మసాజ్.. చలికాలంలో చర్మంలో నూనె ఉత్పత్తిని పెంచుతుంది. ఆయిల్ మసాజ్ చాలా మంచిది. అందుకోసం ఏ ఆయిల్స్ వాడాలో తెలుసుకోండి. బాదం నూనె, భృంగరాజ్ ఆయిల్, మంచి నూనె ఇవన్నీ కూడా చర్మానికి మేలు చేస్తాయి..

ఏ నూనె వాడితే ఏ లాభాలు.. వేప నూనె.. ఇది అన్ని చర్మాలకు సూట్ అవుతుంది. వాపు, ఇన్ఫెక్షన్, మొటిమలు, చర్మ అలర్జీలని తగ్గిస్తుంది.

కొబ్బరినూనె : ఇది దద్దర్లు, ఎరుపెక్కడ, చిన్న ఇన్ఫెక్షన్లని దూరం చేస్తుంది.

బాదం నూనె : మొటిమలని తగ్గించి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది.

షాదావరి : షాదావరి ఆయిల్‌లో యాంటీ ఏజింగ్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది డ్రైనెస్ సమస్యని దూరం చేస్తుంది. చర్మాన్ని దృఢంగా, సాగేలా చేస్తుంది.

భృంగరాజ్ ఆయిల్ .. భృంగరాజ్ ఆయిల్ మొటిమలు, చర్మ సమస్యల్ని తగ్గిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.



# లెనిన్స్ నుంచి రేపు సాంగ్ విడుదల




అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను ఏప్రిల్ 16న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు

## జురాసిక్ పార్క్ మూవీని వదులుకున్న శ్రీదేవి

హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులుకుంటారా? డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు.



మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హా తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో. ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పుకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.

## డ్రాగన్ మూవీలో ఆలియా భట్ ?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబో తున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.



# అనిల్ రావిపూడి సంక్రాంతి సినిమా

**ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జీ5**


టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జిఇఇ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ



చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం. త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, సంక్రాంతి సీజన్‌లో మరోసారి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని దర్శకుడు ఎ÷-లాన్ చేస్తున్నాడు. ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీ, ఎమోషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోల కలయిక, హిట్ డైరెక్టర్ కాంబో, భారీ ఓటీటీ డీల్ అన్నీ కలిసి ఈ సినిమాను ఇప్పటినుంచే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. కాగా, అనీల్ రావిపూడి ఇప్పటి వరకు తెరకెక్కించిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించిన విషయం తెలిసందే.

## టాక్సిస్ వాయిదా ర్యూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు.




Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.